**రిపోర్టర్లు కావలెను**

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

**9908862557**



జాతీయ **వార్త**

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

**ప్రకాశం**

జిల్లా వార్తలు









# మామిడి రైతుకు.. తామర దెబ్బ!





- ఈ పురుగు దెబ్బకు రాలిపోతున్న మామిడి పూత
- విలవిల్లాడుతున్న రైతులు
- అధికారులు స్పందించాలని కోరుతున్న మామిడి రైతులు

**ఉలవపాడు, ఫిబ్రవరి 20 (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో తొమ్మిదేళ్లుగా మామిడి రైతులకు తామర పురుగు దెబ్బతీస్తూనే ఉంది. ఈ ఏడాది కూడా మామిడి తోటలకు తామర పురుగు ఆశించింది. వీటి దెబ్బకు పూతలు, పిందెలు రాలిపడుతున్నాయి. ఉలవపాడు మండలంలో ఐదువేల ఎకరాల పైగా ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. 2017 నుంచి మామిడి తోటలో తామర పురుగు స్వైర విహారం చేస్తున్నాయి. తామర పురుగు సోగిన మామిడి పూతలు పిందే పడకుండానే రాలిపోతాయి. ఒకవేళ కొన్ని పూతల్లో పిందెలు పడినప్పటికీ వాటి నాణ్యతను తామర పురుగులు దెబ్బతిస్తాయి. పిందెలను తామర పురుగు గోగుతుంది. పురుగు గోకిన పిందెలు పెద్దవి అవ్వకుండా రాలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది మంగు సోకిన మామిడికాయలు మార్కెట్లో పెద్దగా ధర పలకదు. ఇప్పటికే సగం తోటలు తామర పురుగు బారిన పడ్డాయి. తామర పురుగు ఉధృతిని చూస్తుంటే ఈసారి మండలంలో 30 శాతానికి మించి మామిడి పంట దిగుబడి రాకపోవచ్చు. తామర పురుగు నివారణ పేరిట మార్కెట్లో పలు రకాల క్రిమిసంహారక మందులు ఉన్నప్పటికీ అవేమి ఈ పురుగును పూర్తిగా నిర్మూలించడం లేదు. పదేపదే క్రిమిసంహారక మందులు పిచికారి చేయటం వల్లన రైతులకు ఆర్థిక భారం తడిసిమోపెడు అవుతుందే తప్ప తామర పురుగు పూర్తిగా నివారణ కావడం లేదు. వ్యవసాయాధికారులు స్పందించి ఈ పురుగు నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టాలో వివరించాలని మామిడి రైతులు కోరుతున్నారు.





## వివాహ వేడుకల్లో మహీధర్ రెడ్డి

**లింగసముద్రం, ఫిబ్రవరి 20(జాతీయ వార్త):** మండల కేంద్రమైన లింగసముద్రంలోని పొలిమేర నాగేశ్వరరెడ్డి, రమణమ్మ కుమారుడు డీఎస్పీ సుదర్శన్ రెడ్డి వివాహానికి మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి శుక్రవారం హాజరై సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించారు. సుదర్శన్ రెడ్డి తెలంగాణలో డీఎస్పీగా ట్రైనింగ్ పొందుతున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో సుదర్శన్ రెడ్డి డీఎస్పీగా ఎంపికయ్యారు. మహీధర్ రెడ్డి వెంట పిచ్చపాటి తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రణాళికబద్ధంగా రీసర్వే చేయండి

- జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి
- సర్వేను పరిశీలించిన జేసీ

**ఉలవపాడు, ఫిబ్రవరి 20 (జాతీయ వార్త):** ప్రణాళికబద్ధంగా రీసర్వే చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి సంబంధిత అధికారులకు సూచించారు. ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో శుక్రవారం భూ రీ సర్వే ను జిల్లా సంయుక్త కలెక్టర్ పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఉద్యోగులకు ఆమె సూచించారు. అనంతరం భీమవరం మూడవ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పరిశుభ్రత పాటించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు సభ్యులకు జీవనోపాధుల సర్వే



**లింగసముద్రం, ఫిబ్రవరి 20 (జాతీయ వార్త):** లింగముద్రం మండలంలో గత రెండురోజుల నుండి పొదుపు సంఘాల సభ్యులకు జీవనోపాధులపైన సర్వే నిర్వహిస్తున్నామని ఏపీఎం కట్టిపల్లి సింహాద్రి రావు తెలిపారు. శుక్రవారం అన్నెబోయినపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేయుటకు మండలంలో 983 పొదుపు సంఘాల సభ్యులకు సర్వే నిర్వహిస్తున్నామని ఇప్పటికే బ్యాంకు రుణాల ద్వారా30 కోట్ల రూపాయలకు పైగా రుణాలు అందజేశామన్నారు. జీవనోపాధి పెంపుదల కోసం సూక్ష్మ రుణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సీసీలు మాధవ్, మాధవరావు, నారాయణమ్మ, సుందరం, అర్చన తదితరులు పోల్గొన్నారు.